**మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించండి**

**జహీరాబాద్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు**

**హుస్సేన్‌నగర్ నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభం**

**సిద్ధివినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు**




కారుగుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు

# ఆశీర్వదించండి..



సిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి కొనింటి మాణిక్‌రావు, నాయకులు

న్యాల్‌కల్, అక్టోబర్ 16: శాసన సభ ఎన్నికల బరిలో పోటీచేస్తున్న జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. మండలంలోని స్వయంభూవుడిగా వెలిసిన సిద్ధివినాయక ఆలయంలో సోమవారం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించేలా ఆశీర్వదించాలని మొక్కుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అంతకుముందు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజారులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పూజల అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, పూజారులు ఎమ్మెల్యేను సన్మానించారు. మండల పరిధిలోని హుస్సేన్‌నగర్ నుంచి ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెట్టారు. పార్టీ మండలాధ్యక్షుడు రవీందర్ ఆధ్వర్యంలో హుస్సేన్ నగర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భాజాభజంత్రీల హోరు, పటాకులు కాల్చుతూ ఘనంగా స్వాగతం పలికారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేకు గ్రామస్తులు స్వాగతం పలుకగా, వారిని ఆయన ఆప్యాయంగా పలుకరించారు. ఎక్కడాలేని విధంగా సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లను చైతన్య పరుస్తూ మరోసారి ఆశీర్వదించాలని కోరారు. దీంతో ఆయనకు ప్రజల నుంచి వస్తున్న స్పందనతో హుషారుగా బట్టలు ఉతుకుతూ, చిన్నారులకు ఎత్తుకుని, వృద్ధులను కలిసి ఆశీర్వదించాలి అంటూ ప్రచారంలో ముందుకు సాగారు. ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మాణిక్‌రావు భాజాభజంత్రీలను వాయిస్తూ పార్టీ నాయకుల, కార్యకర్తలను ఉత్సాహపరిచారు. రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త దేవీప్రసాద్, రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ మహ్మద్ తన్వీర్ తదితరులు ప్రచారంలో బీఆర్ఎస్ సంక్షేమ పాలన, మ్యానిఫెస్టో హామీలను ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాణిక్‌రావుకు మరోసారి మండలం నుంచి భారీ మెజార్టీని ఇచ్చి గెలిపించుకుంటామని ప్రజలు తెలిపారు.



పింఛన్ వస్తుందా అమ్మా..?

## మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపిద్దాం

*- రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త దేవీప్రసాద్*



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న దేవీప్రసాద్

తెలంగాణలో కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, నియోజకవర్గ సమన్వయకర్త దేవీప్రసాద్ అన్నారు. సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే పార్టీని గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. తిరిగి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్సేనన్నారు. జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యేగా కొనింటి మాణిక్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించేందుకు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్ మహ్మద్ తన్వీర్, ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఈదులపల్లి శివకుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే అధోగతి తప్పదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. స్థానికంగా ఉండే జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ పెంటారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మంకాల్ సుభాశ్, గుండప్ప, మండల ఎంపీపీ వైస్ ఎంపీపీ గౌసోద్దీన్, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రవికుమార్, సర్పంచులు కుతుబోద్దీన్, మల్లారెడ్డి, అమీర్, మారుతీయాదవ్, రవికుమార్, ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల నాయకులు నర్సింహారెడ్డి, భాస్కర్, బి.చంద్రప్ప, బస్వరాజ్‌పాటిల్, సంగ్రాంపాటిల్, ప్రవీణ్‌కుమార్, నిరంజన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, అప్పారావుపాటిల్, వెంకట్‌రెడ్డి, తుక్కారెడ్డి, మాణిక్‌రెడ్డి, దేవదాస్, భూమారెడ్డి, హనీఫ్, గౌసోద్దీన్, శ్రీనివాస్, విఠల్, బక్కారెడ్డి, మహేశ్, సంగారెడ్డి, శివస్వామి, సిద్దారెడ్డి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు.

---


### బీఆర్ఎస్‌కు మద్దతుగా

# పార్టీలో చేరికలు

*అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్*

*ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరిన అల్లాదుర్గం, చౌటకూర్, రాయికోడ్ మండలాల కాంగ్రెస్ నాయకులు*

అందోల్, అక్టోబర్ 16: తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్‌కు మద్దతుగా పార్టీలో చేరుతున్నారని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. నియోజకవర్గంలోని అల్లాదుర్గం మండలంలోని వెంకట్‌రావుపేట్, చౌటకూర్ మండలంలోని వెంటక కిష్టాపూర్, రాయికోడ్ మండలంలో సిరూర్ గ్రామాల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంపీ బీబీ పాటిల్, జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, స్టేట్ కార్పొరేషన్ చైర్మన్ భిక్షపతి, మాజీ ఎమ్మెల్సీ, అందోల్ నియోజకవర్గం ఎన్నికల ఇన్‌చార్జి ఫారూఖ్‌హుస్సేన్, ఎమ్మెలే సమక్షంలో పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందుతున్న సంక్షేమా పథకాలు చూసి బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. సీఎం కేసీఆర్ ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు సైతం అండగా నిలుస్తున్నారని, కేసీఆర్‌కు మద్దతుగా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు శివకుమార్, శేఖర్, పవన్‌కల్యాన్, శంకర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



అందోల్ : పార్టీలో చేరుతన్న వారికి కండువా కప్పి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

# ఇంటి ముందు అభివృద్ధి.. కంటి ముందు అభ్యర్థి

**చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమం చెప్పి ఓట్లు అభ్యర్థిస్తాం**

**పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే.సత్యనారాయణ కార్పొరేటర్లు తదితరులు

పటాన్‌చెరు, అక్టోబర్ 16: పటాన్‌చెరు నియోజకవర్గంలో రాష్ట్ర బీఆర్ఎస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టోకు తోడుగా నవరత్న మ్యానిపెస్టోను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రకటించారు. సోమవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎమ్మార్ కన్వెన్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమవేశంలో నియోజకవర్గ మ్యానిఫెస్టో నవరత్నాలును ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, శాసనమండలి ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కే.సత్యనారాయణ, నాయకులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం విజయం సాధించిందన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి దేశానికే ఆదర్శమన్నారు. మినీ ఇండియాగా పిలిచే పటాన్‌చెరు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి చారిత్రాత్మకమన్నారు. పారదర్శకమైన పాలనలో పటాన్‌చెరు నియోజకవర్గం అన్ని రంగాల్లో ముందున్నదన్నారు. ప్రజల సహకారంతో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామన్నారు. సీఎం కేసీఆర్ ఇటీవల ప్రకటించిన పార్టీ మ్యానిఫెస్టో అన్నివర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. నియోజకవర్గంలో రూ.9వేల కోట్ల అభివృద్ధి పనులు చేశామన్నారు. చేసిన అభివృద్ధిని చూపి ప్రజలకు ఓట్లు అడుగుతామన్నారు. కంటి ముందు అభివృద్ధి–ఇంటి ముందు అభ్యర్థి పేరున ప్రచారం నిర్వహిస్తామన్నారు. 55 గ్రామ పంచాయతీలు అభివృద్ధికి మారుపేరులా చేశామన్నారు. అమీన్‌పూర్, తెల్లాపూర్, బొల్లారం మున్సిపాలిటీలు ఆదర్శ మున్సిపాలిటీలుగా మార్చామన్నారు. పటాన్‌చెరు, రామచంద్రాపురం, భారతీనగర్ నగరంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న డివిజన్లన్నారు. వేలాది కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశామన్నారు.

**మహిపాల్‌రెడ్డి చేసిన పనులు భేష్..**

**– ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి**

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చేసిన అభివృద్ధి భేష్ అని మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్‌రెడ్డి అన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ, వారి కోసం పనులు చేయడంలో ఎమ్మెల్యే ముందున్నారన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కే.సత్యనారాయణ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టో అన్నివర్గాలను అభివృద్ధి చేసేలా ఉందన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఎమ్మెల్యే ప్రకటించిన నవరత్నాలు మ్యానిఫెస్టో బాగుందని కొనియాడారు. ప్రజలు బీఆర్ఎస్‌ను బ్రహ్మండమైన మెజార్టీతో గెలిపిస్తారని చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, జడ్పీటీలు సుధాకర్‌రెడ్డి, సుప్రజావెంకట్‌రెడ్డి, కుమార్‌గౌడ్, ఎంపీపీలు సుష్మశ్రీవేణుగోపాల్‌రెడ్డి, ఈర్ల దేవానంద్, కార్పొరేటర్లు పుష్పానగేశ్‌యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, దశరథరెడ్డి, వెంకట్‌రెడ్డి, పరమేశ్, శకీల్, గూడెం యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

### పటాన్‌చెరు నియోజకవర్గ మ్యానిఫెస్టో నవరత్నాలు

1. 55 గ్రామ పంచాయతీల్లో అంబులెన్స్‌లు అందజేత, ప్రజలకు అత్యవసర వేళ సాయం.
2. ప్రతి గ్రామంలో మహిళా సమాఖ్య భవనం నిర్మాణం. అన్ని పంచాయతీల్లో మహిళా భవనాలు నిర్మించేందుకు హామీ.
3. ప్రతి మండలంలో మినీ స్టేడియం. ఐదు మండలాల్లో ఐదు ఎకరాల చొప్పున కేటాయింపు. యువత, క్రీడాకారుల కోసం స్టేడియాల నిర్మాణం.
4. కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా ప్రతి ఫంక్షన్‌హాల్స్ నిర్మాణం. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల లబ్ధిదారులు పెండ్లిళ్లు చేసుకునేందుకు అవకాశం.
5. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు పట్టుచీరల పంపిణీ.
6. నిరుద్యోగ యువతీయువకులకు ఉచిత శిక్షణ కేంద్రం. అన్ని పోటీ పరీక్షలకు, పరిశ్రమల్లో ఉపాధి కోసం ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు హామీ.
7. గుమ్మడిదల, అమీన్‌పూర్ మండలాల పరిధిలో నూతన జూనియర్ కళాశాలల ఏర్పాటు.
8. గుమ్మడిదల మండలంలోని రైతులకు ఆధునిక వసతులతో గోదాము నిర్మాణం చేసి అందుబాటులోకి తేవడం.
9. హిందూ, ముస్లిం, క్రిస్టియన్ కమ్యూనిటీల కోసం 15 ఎకరాల్లో వైకుంఠధామాల నిర్మాణం, ముస్లింలకు ఖబ్రస్థాన్ల ఏర్పాటు.